www.kalamjyothi.com

# కలంజ్యోతి

రేపటి కోసం

మంగళవారం 14.01.2025

పచ్చని తోరణాలు
పతంగుల పోరాటాలు
రంగురంగుల రంగవల్లులు
బసవన్నల ఆటపాటలు
కొత్త అల్లుళ్ల సందళ్లు
పండగ తెచ్చే సంబురాలు
మీకు, మీ కుటుంబ సభ్యులకు
కలంజ్యోతి పాఠకులకు

సంక్రాంతి పర్వదినం సందర్భంగా మంగళవారం మా కార్యాలయానికి సెలవు. కావున బుధవారం సంచిక వెలువడదు. పునర్దర్శనం గురువారం.

# సంక్రాంతి శుభాకాంక్షలు





**రమేష్ పెండ్యాల**
ఎడిటర్, కలంజ్యోతి
9494 009 003

**కలంజ్యోతి, హైదరాబాద్ :**
పెట్టుబడులకు గమ్య స్థానంగా తెలంగాణ ఇప్పటికే దేశంలో అందరి దృష్టిని ఆకర్షిస్తుందని సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు వివరించారు. దేశ విదేశాల్లో పేరొందిన కంపెనీలు భారీగా పెట్టుబడులు పెట్టేందుకు రాష్ట్రంలో అనుకూలమైన వాతావరణముందని అభిప్రాయపడ్డారు. ఫ్యూచర్ సిటీగా వెలుగొందుతున్న హైదరాబాద్ సిటీలో ఉన్న సానుకూలతలను ప్రపంచ వేదికపై పరిచయం చేసేందుకు సన్నద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పారిశ్రామిక విధానం అందరినీ ఆకర్షిస్తోందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. తొలి ఏడాదిలోనే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన పథకాలు, అభివద్ధి పనులన్నీ రాష్ట్రాన్ని బలమైన ఆర్థిక వ్యవస్థగా నిలబెట్టాయని వెల్లడించారు. సోమవారం జూబ్లీహిల్స్ లోని నివాసంలో పరిశ్రమల శాఖపై అధికారులతో సమీక్ష నిర్వహించిన సీఎం రేవంత్ రెడ్డి ఈ నెల 20 నుంచి దావోస్ పర్యటన నేపథ్యంలో రాష్ట్రంలో పెట్టుబడుల సమీకరణ, వాటి పురోగతి ని అడిగి తెలుసుకున్నారు. గత ఏడాది ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్న ఏయే కంపెనీ లు రాష్ట్రంలో కార్యకలాపాలను ప్రారంభించాయి.. అవి ఏయే దశలో ఉన్నాయో ఆరా తీశారు.తొలి ఏడాదిలో రాష్ట్రానికి భారిగా పెట్టుబడులు వచ్చాయని సంతృప్తి వ్యక్తం చేశారు.కాగా గత ఏడాది దావోస్ లో జరిగిన వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ సదస్సులో చేసుకున్న ఒప్పందాలతో 14 ప్రముఖ కంపెనీలు రాష్ట్రంలో రూ.40232 కోట్ల పెట్టుబడులకు ముందుకు వచ్చాయని అధికారులు సీఎం కు వివరించారు. దాదాపు 18 ప్రాజెక్టులకు ఒప్పందాలు కుదిరాయన్న అధికారులు వీటిలో దాదాపు 17 ప్రాజెక్టులు ప్రారంభమయ్యాయని సీఎంకు వివరించారు. పది ప్రాజెక్టులు వివిధ దశల్లో వేగం పుంజుకున్నాయని, ఏడు ప్రాజెక్టుల అమలు ప్రారంభ దశలో ఉందని తెలిపారు. కంపెనీల వారిగా పురోగతిని మంత్రి శ్రీధర్ బాబు తో సీఎం చర్చించారు.

- పరిశ్రమలశాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- పెట్టుబడుల కోసం క్యూ కడుతోన్న కంపెనీలు
- ప్రపంచ వేదికపై పరిచయానికి ఫ్యూచర్ సిటీ
- రాష్ట్ర పారిశ్రామిక విధానం




# పెట్టుబడులకు కేరాఫ్‌గా తెలంగాణ



## 16 నుంచి 22 వరకు సీఎం టూర్

ఈ నెల 16 నుంచి 19 వరకు సింగపూర్, 20 నుంచి 22 వరకు ముఖ్యమంత్రి దావోస్ లో పర్యటించనున్నారు. ముఖ్యమంత్రితో పాటు మంత్రి శ్రీధర్ బాబు, పరిశ్రమల శాఖ ఉన్నతాధికారులు ఈ పర్యటన లో ఉంటారు. సింగపూర్ లో స్కిల్ యూనివర్సిటీతో ఒప్పందాలతో పాటు ఇతర పెట్టుబడులకు పలు సంస్థలతో సంప్రదింపులు జరుపుతారు. దావోస్ లో వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ వార్షిక సదస్సులో పాల్గొంటారు. ఈ ఆరు రోజుల పర్యటనకు సంబంధించిన షెడ్యూలుతో పాటు, అక్కడ జరిగే సదస్సులు, వివిధ పరిశ్రమల ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశాల ప్రణాళికను అధికారులు సీఎంకు వివరించారు. కాగా ఈ సమీక్షలో ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, టీజీఐఐసీ ఎండీ విష్ణువర్ధన్ రెడ్డి ఈపాల్గొన్నారు.

### ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై

# స్పీకర్‌కు ఫిర్యాదు

**జగిత్యాలలో ఎమ్మెల్యే సంజయ్ కు మద్దతుగా నిరసనలు**

**కలంజ్యోతి, జగిత్యాల :**
హుజరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ స్పీకర్ గడ్డం ప్రసాద్ కు ఫిర్యాదు చేశారు. కరీంనగర్ జిల్లాలో పథకాల అమలుకు సంబంధించి నిర్వహించిన సమీక్ష సమావేశంలో కౌశిక్ రెడ్డి తనపై దురుసుగా ప్రవర్తించడంతో పాటు తన హక్కులకు భంగం కలిగించినట్లు సంజయ్ కుమార్ స్పీకర్ దృష్టికి తీసుకువెళ్లారు. ఇక ఈ ఘటనకు సంబంధించి కౌశిక్ రెడ్డి వ్యవహార శైలి పై సొంత పార్టీ నాయకులు సైతం ఇప్పటి వరకు స్పందించలేదు. కాగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అనుచరులతో పాటు కొందరు కాంగ్రెస్ నాయకులు జగిత్యాలలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఇప్పటికే మూడు చోట్ల కౌశిక్ రెడ్డి పై కేసులు నమోదు అవగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ సైతం నేరుగా పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు ఆయన అనుచరులు తెలిపారు.



# నేడు పసుపు బోర్డు ప్రారంభం

**వర్చువల్ గా ప్రారంభించనున్న కేంద్ర మంత్రి పీయూష్ గోయల్**

**మాట నెగ్గించుకున్న ఎంపీ అర్వింద్ ధర్మపురి**

**కలంజ్యోతి, నిర్మల్ :**
నిజామాబాద్ జిల్లా కేంద్రంగా పసుపు బోర్డు ఏర్పాటుకు కేంద్రం పచ్చజెండా ఊపింది. ఈ మేరకు మంగళవారం పసుపు బోర్డు కార్యాలయాన్ని ఏర్పాటు చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అలాగే పసుపు బోర్డును కేంద్ర మంత్రి పీయూష్ గోయల్, ఎంపీ అర్వింద్ వర్చువల్ గా నిజామాబాద్ లోని నిఖిల్ సాయి హోటల్ లో ప్రారంభించనున్నారు. అందుకు సంబంధించిన ఏర్పాట్లు చేశారు. దీంతో గత ఏడేళ్లుగా నానుతున్న పసుపు బోర్డు ఏర్పాటు చేయడంతో జిల్లా రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. పసుపు బోర్డు ఏర్పాటు చేయడంలో ఎంపీ అరవింద్ కీలక పాత్ర పోషించడం కాకుండా, ఎన్నికల్లో ఇచ్చిన మాట నిలబెట్టుకున్నట్లు అయింది. మరోవైపు తనకు అత్యంత సన్నిహితుడైన పల్లె గంగారెడ్డికి జాతీయ పసుపు బోర్డు సంస్థకు చైర్మన్ చేయడంతో కేంద్రంలో తన పట్టు నిలుపుకోవడం విశేషం.



కలంజ్యోతి 3
మంగళవారం 14.01.2025 Local News



# కొండగట్టులో 24 వ గిరి ప్రదక్షణ

## వేలాదిగా తరలివచ్చిన భక్తులు

ప్రముఖ కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ గిరిప్రదక్షిణ సోమవారం ఘనంగా జరిగింది. చిలుకూరు బాలాజీ టెంపుల్ అర్చకులు సురేష్ ఆత్మారాం మహారాజ్ గురూజీ ఆధ్వర్యంలో చేపట్టిన 24 వ గిరి ప్రదక్షణలో వెయ్యి మందికి పైగా భక్తులతో పాటు రాజకీయ నాయకులు, వివిధ సేవా సంస్థలు, భజన మండలి సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంజన్న నామస్మరణ, భజన పాటలతో గిరి ప్రదక్షణ కార్యక్రమం మారు మ్రోగింది. ప్రదక్షిణ అనంతరం భక్తులు కొండగట్టు అంజన్నను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా సురేష్ ఆత్మరామ్ మహారాజు మాట్లాడుతూ అరుణాచలం మాదిరిగా కొండగట్టు గిరిప్రదక్షిణ ప్రసిద్ధి చెందుతుందన్నారు. రాష్ట్రం నలుమూలల నుంచి భక్తులు వందలాదిగా తల్లి రావడం ఆనందంగా ఉందన్నారు. అంజన్న అనుగ్రహంతో ప్రతి పౌర్ణమికి గిరి ప్రదక్షణ ఘనంగా కొనసాగుతుందని సంతోషం వ్యక్తం చేశారు. కాగా, కొండ చుట్టూ భక్తులకు సౌకర్యంగా రహదారి నిర్మించడంపై కాంగ్రెస్ నాయకులను ఆయన అభినందించారు. అలాగే ప్రతి పౌర్ణమికి గిరి ప్రదక్షిణ అనే బోర్డులు అక్కడక్కడ ఏర్పాటు చేయాలని మాజీ ఎంపీపీ దారం ఆదిరెడ్డిని కోరారు. ఆదిరెడ్డి మాట్లాడుతూ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సహకారంతో గిరి ప్రదక్షిణ రహదారి చేపట్టినట్లు, గతంలో జీవన్ రెడ్డి, రాజేశం గౌడ్ కృషితో ఘాట్ రోడ్డు (ఫార్మేషన్) అభివృద్ధి చేసుకున్నట్లు చెప్పారు. భవిష్యత్తులో అరుణాచలం తరహాలో కొండగట్టు గిరిప్రదక్షిణ ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.







# గోదా-రంగనాథుల కళ్యాణం

**కలంజ్యోతి, మల్యాల :**

ప్రముఖ కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో సోమవారం శ్రీ గోదాదేవి రంగనాథుల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన మండపంలో ఉత్సవమూర్తులను ప్రతిష్టించి, వేదమంత్రోత్సవాల మధ్య ఆలయ అర్చకులు, వేదపండితులు కళ్యాణ వేడుక జరిపించారు. కళ్యాణ మహోత్సవాన్ని వందలాదిగా భక్తులు తిలకించారు. స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కళ్యాణ వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం అంజన్న దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ స్థానాచార్యులు కపిందర్, ప్రధాన అర్చకులు జితేంద్ర ప్రసాద్, ఉప ప్రధానార్చకులు చిరంజీవి స్వామి, స్థానిక మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లీశ్వరి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంగ ఆనందరెడ్డి, జిల్లా యూత్ అధ్యక్షులు ముత్యం శంకర్ గౌడ్, మాజీ ఎంపీపీ దారం ఆదిరెడ్డి, నాయకులు వెల్మ లక్ష్మారెడ్డి, బత్తిని శ్రీనివాస్ గౌడ్, మ్యాక లక్ష్మణ్, యూత్ అధ్యక్షులు శనిగారపు తిరుపతి, వీరబత్తిని ప్రసాద్, సంత ప్రకాష్ రెడ్డి, తాళ్ళ హరినాథ్, తదితరులు పాల్గొన్నారు.





# గాడిద మెడలో కౌశిక్ రెడ్డి ఫొటో

**కలంజ్యోతి, జగిత్యాల :**

జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పట్ల హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వ్యవహరించిన తీరు అనుచిత వ్యాఖ్యల పట్ల సంజయ్ అనుచరులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆదివారం జగిత్యాలలో గాడిద మెడకు ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఫోటో తగిలించి ఊరేగించారు. సహచర ఎమ్మెల్యే అని కూడా చూడకుండా దురుసుగా వ్యవహరించిన కౌశిక్ రెడ్డి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని అన్నారు. కౌశిక్ రెడ్డి వెంటనే ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.



# సోషల్ మీడియాలో మహిళల అసభ్యకర ఫొటోలు

## నిందితుడి పై కేసు నమోదు చేసిన పోలీసులు

**కలంజ్యోతి, జగిత్యాల :**

దొంగ చాటుగా మహిళల ఫొటోలు తీస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్న వ్యక్తిపై ఐటీ ఆక్ట్ తో పాటు పలు సెక్షన్ల కింద జగిత్యాల పోలీసులు కేసు నమోదు చేశారు. తన ఫొటోలు తన ప్రమేయం లేకుండా అసభ్యంగా సోషల్ మీడియాలో పోస్ట్ అయినట్లు ఓ మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు జగిత్యాల పోలీసులు దర్యాప్తు చేపట్టారు.



ఈ మేరకు బుగ్గారం మండలం గోపులాపూర్ గ్రామానికి చెందిన బండారి శ్రావణ్ అనే వ్యక్తిని నిందితుడుగా పోలీసులు గుర్తించారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ రఘుచందర్ వివరాలు వెల్లడించారు. పట్టణంలో స్థానికంగా సెల్ పాయింట్ నిర్వహిస్తున్న శ్రవణ్ రద్దీ ప్రాంతాలకు వచ్చి వెళ్లే మహిళలను అసభ్యకర రీతిలో ఫొటోలు తీస్తూ ఇంస్టాగ్రామ్ పేజీలో అప్లోడ్ చేస్తున్నట్లు గుర్తించామన్నారు. మహిళల పరువుకు నష్టం కలిగించే విధంగా పోస్టులు పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# రాబడికి యత్నించిన ఇద్దరి అరెస్ట్

**కలంజ్యోతి, మల్యాల :**

మల్యాల మండలం రామన్నపేట గ్రామానికి చెందిన సుగుణమ్మ అనే మహిళ మెడలోంచి ఆదివారం గొలుసు అపహరణకు యత్నించిన ఇద్దరు వ్యక్తులను పట్టుకొని, అరెస్టు చేసినట్లు సీఐ నీలం రవి తెలిపారు. సోమవారం పోలీస్ స్టేషన్లో సీఐ నిందితుల వివరాలు తెలిపారు. రాబడికి యత్నించిన ఇద్దరు మండలంలోని రాజారం గ్రామానికి చెందిన శివరాత్రి రాజేశం, శివరాత్రి జగన్ లని సీఐ పేర్కొన్నారు. పరారీలో ఉన్న నిందితులను ఎస్సారెస్పీ కెనాల్ వద్ద పట్టుకున్నట్లు, వారి నుంచి బైక్, రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ నరేష్ కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





# సంక్రాంత్రి శుభాకాంక్షలు

కలంజ్యోతి ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర ప్రజలకు సీఎం రేవంత్ రెడ్డి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. అన్ని కుటుంబాల్లో సంక్రాంతి కొత్త వెలుగులు తీసుకు రావాలని సీఎం ఆకాంక్షించారు. ప్రజలందరూ ఆనందంగా భోగి, సంక్రాంతి, కనుమ పండుగలు జరుపుకోవాలని కోరారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని పతంగులు ఎగరేసేటప్పుడు జాత్రగత్తగా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. నాలుగు సంక్షేమ పథకాల అమలుకు సంక్రాంతి పండుగ నాంది పలుకుతోందని అన్నారు.



అలాగే నర్సంపేట నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నికల హామీలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని నెరవేస్తుస్తామన్నారు.



మెదక్ జిల్లా ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి మెదక్ జిల్లా నాయకులు గాలి అనిల్ కుమార్ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలంతా సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు.



నర్సాపూర్ నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే సునీతారెడ్డి సంక్రాంత్రి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు అంతంత సాంప్రదాయ బద్ధంగా నిర్వహించే సంక్రాంతి పండుగను ఆనందగా జరుపుకోవాలని అన్నారు.



